క్లుప్తంగా

ఉన్నత లక్ష్యాలు సాధించాలి



ముస్తాబాద్: గంభీరావుపేటలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో ఇంటర్, పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదవాలని స్పెషల్ ఆఫీసర్ వసంత అన్నారు. క్రమశిక్షణ, పట్టుదల ప్రతి విద్యార్థికి అవసరమన్నారు. ప్రభుత్వం కల్పించిన వసతులను సద్వినియోగం చేసుకుని లక్ష్యం చేరాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోచమ్మకు బోనాలు



బోనాలతో మహిళలు

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలో ఆదివారం పోచమ్మ బోనాలు పండుగను ఘనంగా నిర్వహించారు. మహిళలు నెత్తిన బోనాలతో మహిళలు ఆలయానికి తరలివెళ్లారు. అనంతరం పోచమ్మతల్లికి చలిబోనం నైవేద్యం, కల్లుసాక సమర్పించారు.

ప్రసన్న హరికృష్ణకు మద్దతుగా ప్రచారం



వెంకట్రావుపల్లిలో ప్రచారం

బోయినపల్లి: పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణకు మద్దతుగా కట్ట గోవర్ధన్ గౌడ్ ఆధ్వర్యంలో మండలంలోని వెంకట్రావుపల్లి గ్రామంలో శుక్రవారం పలువురు యువకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గోవర్ధన్ మాట్లాడుతూ హరికృష్ణకు మొదటి ప్రాధాన్యంగా ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో యువకులు, తదితరులు ఉన్నారు.

ఎస్సై నుంచి ఎస్పీ స్థాయికి..

- సీఐడీ ఎస్పీగా రామ్‌రెడ్డి



రామ్‌రెడ్డి

ఎల్లారెడ్డిపేట/వీర్నపల్లి: ఒకప్పటి కల్లోలిత ప్రాంతం వీర్నపల్లి మండలం గర్జనపల్లిలో జన్మించిన భూక్య రామ్‌రెడ్డి పోలీస్‌శాఖలో ఎస్సై నుంచి ఎస్పీ స్థాయికి ఎదిగారు. సీఐడీ ఎస్పీగా శనివారం హైదరాబాద్‌లో పోస్టింగ్ రావడంతో స్థానికులు, ఆయన స్నేహితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ



ఇల్లంతకుంట: మండలంలోని కందికట్కూర్, రహీంఖాన్‌పేట, జంగారెడ్డిపల్లి, గ్రామాల్లో పలువురికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. రహీంఖాన్‌పేటలో గడ్డమీది పద్మకు రూ.19వేలు, రగుల మేఘనకు రూ. 10,500, బిళ్లమీది కన్నయ్యకు రూ.27వేలు, పెంకాసుల ప్రవీణ్‌కు రూ.30వేలు, జంగారెడ్డిపల్లెలో పండుగ రమేశ్‌కు రూ. 56వేలు, కుమ్మరవేని రాములుకు రూ.17,500 చెక్కులు అందజేశారు. కందికట్కూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు బిగుల్ల విజయ్, రహీంఖాన్‌పేట గ్రామ అధ్యక్షుడు బత్తిని నారాయణ, నాయకులు తదితరులు పాల్గొన్నారు

ఆకురాలింది.. అంటుకుంటే ముప్పే !



చందుర్తి: మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆవరణలో హరితహారంలో భాగంగా నాటిన మొక్కలన్నీ ఏపుగా పెరిగాయి. అసలే వేసవికాలం... అయితే చెట్ల ఆకులన్నీ రాలడంతో నిప్పంటుకుంటే మంటలు చెలరేగే ప్రమాదం ఉందని పలువురు వాపోతున్నారు. ప్రమాదం సంభవించకముందే ఎండిన ఆకును పోగుచేసి ఇక్కడ నుంచి తరలించాలని, లేకుంటే నిప్పంటించి చల్లార్చాలని స్థానికులు కోరుతున్నారు. ఇప్పటికే మండలంలోని లింగంపేట శివారు వీరుని గుట్ట ప్రాంతంలో నాటిన హరితహారం మొక్కలకు నిప్పంటుకొని 50కి పైగా మొక్కలు కాలిపోయాయి. ప్రమాదం జరగకముందే ముందు జాగ్రత్తలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



రేకులషెడ్డు కోసం గుంతలు తీసి వదిలేసిన దృశ్యం



షెడ్డు కోసం పక్కన వేసిన రేకులు, పైపులు

జాతర సమీపిస్తున్నా ఏర్పాట్లు అంతంతే..

- మహాజాతరకు నాంపల్లి గుట్టపై కనీస వసతులు కరువు
- తూతూ మంత్రంగా పందిళ్లు
- మూలనపడ్డ వాటర్ ఫౌంటేన్

వేములవాడఅర్బన్: వేములవాడ రాజన్న అనుబంధ దేవాలయమైన నాంపల్లి గుట్టపైకి నిత్యం భక్తులు వస్తుంటారు. వివిధ ప్రాంతాల నుంచి వేములవాడలో జరిగే మహాశివరాత్రికి వచ్చిన భక్తులు రాజన్న దర్శనం అనంతరం పక్కన ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న నాంపల్లి గుట్టపై ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుంటారు. ఏటా అధికారులు నాంపల్లి గుట్టపై తూతూ మంత్రంగా ఏర్పాట్లు చేస్తూ చేతులు దులుపుకుంటున్నారు. ఈ మహాశివరాత్రికి కూడా అలాగే ఏర్పాట్లు చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

రేకులషెడ్డు కోసం గుంతలు..

శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం ముందు ఏటా పందిళ్లు వేస్తున్నారు. వేసవి కావడంతో భక్తులు ఇబ్బంది పడుతున్నారు. దీంతో అధికారులు ఆలయం ముందు గరుఢ స్తంభం వరకు రేకుల షెడ్డు వేస్తామని నెలరోజుల క్రితం రేకులు, పైపులు తీసుకువచ్చి గుట్టపై వేశారు. గుంతలు తీసి వదిలేశారు. మహాశివరాత్రికి సమయం సరిపోదని రేకుల షెడ్డు వేయడం వదిలేశారు.

నిరుపయోగంగా వాటర్ ఫౌంటేన్..

గుట్టపై స్వామివారి ఆలయం పక్కన భక్తులకు అహ్లాదకరం కోసం వాటర్ ఫౌంటేన్, చుట్టూ పార్కు ఏర్పాటు చేశారు. వాటర్ ఫౌంటేన్ ఏర్పాటు చేసినా పనిచేయడం లేదు. చుట్టూ పార్కు ఏర్పాటు చేసినప్పటికీ పట్టించుకోకపోవడంతో మొక్కలు ఎండిపోయాయి. ఇప్పటికైనా అధికారులు వాటర్ ఫౌంటేన్‌ను వినియోగంలోకి తీసుకువస్తే గుట్టపైకి వచ్చే భక్తులకు ఆహ్లాదకరంగా ఉంటుందని భక్తులు అభిప్రాయపడుతున్నారు.

టాయిలెట్స్ కరువు

నాంపల్లి గుట్టపై స్వామివారి ఆలయం పక్కన వాటర్ ఫౌంటేన్ పక్కన ఖాళీస్థలంలో భక్తులకు మూత్రశాలలు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని భక్తులు కోరుతున్నారు. లడ్డూ కౌంటర్ వద్ద మాత్రమే కంటేనర్‌లో మరుగుదొడ్లు, మూత్రశాలలు ఏర్పాటు చేశారు. అవి మహాశివరాత్రికి తాళాలు తీసి మళ్లీ మూసివేస్తారు. మిగతా చోట్ల కాళీయమర్ధనం వద్ద మూత్రశాలలు, మరుగుదొడ్లు పనిచేయవు. లక్ష్మీనరసింహస్వామి ఆలయం గుట్టపై కూడా టాయిలెట్స్ లేవు. ఎవరికైన అత్యవసర పరిస్థితి వస్తే ఎండకాలం కావడంతో కనీసం గుట్టపై పచ్చని చెట్లు కూడ లేవు. అధికారులు కనీసం మూత్రశాలలు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రతి మహాశివరాత్రికి తాత్కాలిక పనులు చేసి చేతులు దులుపుకుంటున్నారని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు గుట్టపై ఫౌంటేన్, లడ్డూ కౌంటర్ పక్కన ఖాళీస్థలంలో, కాళీయ మార్ధనం పక్కన మూడు చోట్ల మూత్రశాలలు, మరుగుదొడ్లు నిర్మించాలని కోరుతున్నారు.



నిరుపయోగంగా వాటర్ ఫౌంటేన్

భక్తులకు ఇబ్బంది రాకుండా చూస్తాం



నాంపల్లి గుట్టపై రేకుల షెడ్డు మహా శివరాత్రి తర్వాత వేస్తాం. తాత్కాలిక మరుగుదొడ్లు వినియోగంలోకి తీసుకువస్తాం. మహాశివరాత్రికి గుట్టపైకి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగకుండా తాగునీటి సౌకర్యం, ఉచిత టిఫిన్, లడ్డూ, పులిహోర అందుబాటులో ఉంచుతాం.

– నరేందర్, నాంపల్లి ఆలయ ఇన్‌చార్జి

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు

కోనరావుపేట: మండలంలోని పల్లిమక్తలో శ్రీ దుర్గాంబిక దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు ఘనంగా జరిగాయి. గ్రామంలో నూతనంగా నిర్మించిన దుర్గమ్మ ఆలయంలో శుక్రవారం నుంచి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఆదివారం యంత్ర, విగ్రహ, శిఖర గోపుర ప్రతిష్ఠ కార్యక్రమాలు నిర్వహించారు. నేత్రోన్మీళనం, కుంభాభిషేకం, శాంతి కళ్యాణం కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి చెన్నమనేని వికాస్‌రావు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి, సెస్ మాజీ చైర్మన్ అల్లాడి రమేశ్ తదితరులు హాజరయ్యారు.



పల్లిమక్తలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, తదితరులు

‘బీజేపీ చేసిందేమీ లేదు’



మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

ముస్తాబాద్: రాష్ట్ర అభివృద్ధికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేసిందేమీ లేదని జెడ్పీ మాజీ కో ఆప్షన్ సభ్యుడు మహ్మద్ సర్వర్ అన్నారు. మండలకేంద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులున్నా బడ్జెట్‌లో రాష్ట్రానికి ఒక్క ప్రాజెక్టుకు నిధులు తీసుకురాలేదన్నారు. పసుపు బోర్డుకు, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీకి నిధులు రాలేదన్నారు. పదేళ్ల రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్‌వన్‌గా తీర్చిదిద్దిన కేసీఆర్‌ను బీజేపీ నాయకులు విమర్శించడం సరికాదన్నారు. పంటలు ఎండుతుంటే ప్రభుత్వాలు చోద్యం చూస్తున్నాయని విమర్శించారు. మనోహర్, శీలం స్వామి, తాళ్ల రాజు, అన్వర్, నర్సింలు, బాలయ్య, జహంగీర్, పల్లెసత్యం, వెంకటేశ్, సుదర్శన్ ఉన్నారు.

మారని సమాచారం



కోనరావుపేట: మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో అధికారులు మారినా సమాచారం మారడం లేదు. పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న అధికారులతో పాటు గ్రామస్థాయి అధికారుల వివరాలను తెలుపుతూ గతంలో గ్రామాల్లోని కూడళ్లలో గ్రామ పోలీస్, ఎస్సై, సీఐల పేర్లు తెలుపుతూ వారి ఫోన్ నెంబర్లను రాయించారు. ఈ పద్ధతి గ్రామ ప్రజలకు సులువుగా ఉండేది. పోలీస్ అధికారుల పేరు, ఫోన్ నెంబర్లను ఇతరులను అడిగేందుకు ఇబ్బందులు పడుతున్నారు. అయితే ఏ అధికారి వచ్చినా ఫోన్ నెంబర్ అదే ఉంటుందన్న విషయం కూడా చాలామందికి తెలియదు. సంబంధిత అధికారులు స్పందించి గ్రామాల్లోని బోర్డులపై ప్రస్తుత అధికారుల పేర్లు రాయిస్తే బాగుంటుందని ఆయా గ్రామాల ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

రేణుకా ఎల్లమ్మ సేవలో మంత్రి, విప్

వేములవాడఅర్బన్: వేములవాడ మండలం కొడుముంజలో శ్రీరేణుకా ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతి ష్ఠాపన మహోత్సవం సందర్భంగా ఆదివారం అ మ్మవారిని ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్, మంత్రి పొన్నం ప్రభాకర్, విప్ ఆది శ్రీనివాస్, గ్రంథాలయ చైర్మన్ సత్యనారాయణ, కరీంనగర్ పార్లమెంట్ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు దర్శించుకున్నారు.

మద్యంతాగి వాహనాలు నడిపితే కేసు

ఎల్లారెడ్డిపేట:మండలంకేంద్రంలోని 8 వారులో పోలీసులు ఆదివారం డ్రంకెన్‌డ్రైవ్ తనిఖీ చేపట్టారు. మద్యంతాగి వాహనాలు నడిపిన ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమాకాంత్ తెలిపారు. ఎస్సై మాట్లాడుతూ వాహనదారులు మద్యంతాగి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామన్నారు.

కేసు నమోదు

సిరిసిల్లక్రైం: ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించిన వారిపై కేసు నమోదు చేసినట్లు టౌన్ సీఐ కృష్ణ తెలిపారు. సిరిసిల్ల బతుకమ్మ ఘాటు వద్ద టీస్టాల్‌కు బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్టర్ పెట్టుకుని ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించడంతో సంబంధిత టీస్టాల్ ను ఉన్నతాధికారుల ఆదేశాలతో తరలించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, మరికొందరు అధికారుల విధులకు ఆటంకం కలిగించడంతోపాటు ఎన్నికల కోడ్ నో బేఖాతర్ చేస్తూ పలువురు రెచ్చగొట్టే విధంగా వీడియోలు సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ ఇన్‌చార్జి శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు బొల్లి రామ్మోహన్, బత్తుల శ్రీనివాస్, దార్ల సందీప్, కత్తెర వరుణ్, సుంకపాక మనోజ్, సబ్బాని హరీశ్, వేముల గంగాధర్ మరి కొంతమందిపై సిరిసిల్ల టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు.



బోయినపల్లి : సమావేశమైన పూర్వ విద్యార్థులు


పూర్వ విద్యార్థుల సమ్మేళనం

బోయినపల్లి/ఎల్లారెడ్డిపేట: బోయినపల్లి మండలంలోని విలాసాగర్ హైస్కూల్‌లో 2002–2003లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం జరిగింది. అప్పటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుకొని ఆనందంగా గడిపారు. గతంలో తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఆటపాటలతో రోజంతా ఆనందంగా గడిపారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని అల్మాస్‌పూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2002–2003లో పదో తరగతి చదివిన పూర్వ సమ్మేళనాన్ని పాఠశాలలో నిర్వహించారు. అప్పటి జ్ఞాపకాలను నెమరువేసుకొని ఆనందంగా గడిపారు. అప్పటి ఉపాధ్యాయులు గోపాల్‌రెడ్డి, శ్రీనివాస్, అంజిల్‌రెడ్డి, జ్యోత్స్నలను సన్మానించారు. పూర్వ విద్యార్థులు అరుంధతి, మాధవి, హరిత, శిరీష, దేవరాజు, రామకృష్ణ, రవి, శ్రీనివాస్‌రెడ్డి, రాములు, షాదుల్లా, బాపురెడ్డి పాల్గొన్నారు.



ఎల్లారెడ్డిపేట: అల్మాస్‌పూర్‌లో ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

వేములవాడ సమాచారం



వేములవాడ రాజన్న సన్నిధిలో ఆదివారం భక్తుల రద్దీ కొనసాగింది. సాయంత్రం 4 గంటల వరకు వసతి గదుల సమాచారం.

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	0	1,680
భీమేశ్వర సదన్ ఏసీ	0	1,344
భీమేశ్వర సదన్ సూట్స్	0	1,680
భీమేశ్వర గెస్టుహౌస్	0	2,800
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	0	1,008
నందీశ్వర నాన్‌ఏసీ	0	560
నందీశ్వర సూట్స్	0	2,800
లక్ష్మీగణపతి కాంప్లెక్స్	0	448
పార్వతీపురం స్పెషల్	0	672
పార్వతీపురం సాధారణ	01	336

- వేములవాడ



కోనరావుపేట: మండలంలోని నిమ్మపల్లిలో 6,7 వార్డుల్లో పారిశుధ్య పనులు అస్తవ్యస్తంగా మారాయి. మురుగునీటితో దోమలు వృద్ధి చెంది ప్రజలు పలు వ్యాధుల బారినపడుతున్నారు. వెంటనే మురుగుకాలువలను శుభ్రంచేయాలని పలువురు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి :
అనిల్, పంచాయతీ కార్యదర్శి, సెల్ నెం : 9000499120

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి ‘సాక్షి’ కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

వేసవిలో జాగ్రత్తలు తీసుకోవాలి

సిరిసిల్లటౌన్: జిల్లా సమాచార శాఖ ఆధ్వర్యంలో సిరిసిల్లలోని కార్మికవాడల్లో కళాజాత నిర్వహించారు. బీవైనగర్, సుందరయ్యనగర్‌లో తెలంగాణ సాంస్కృతిక సారథి ఎడమల శ్రీదర్ రెడ్డి కళాబృందం కళా ప్రదర్శన ఇచ్చారు. వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎండలు, వడగాలుల తీవ్రతపై అవగాహన కల్పించారు. కూలి పనికి వెళ్లేవారు ఉదయం, సాయంత్రం పనులు చేసుకోవాలన్నారు. ఎండలో బయటకు వెళ్లేటప్పుడు తలపాగా టోపీ గొడుగు, తాగునీరు వెంట తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో జిల్లా సాంస్కృతిక సారథి జిల్లా టీమ్ లీడర్ ఎడమల శ్రీధర్ రెడ్డి, కళాకారులు శ్రీరాముల రామచంద్రం, గడ్డం శ్రీనివాస్, గుగ్గిల్ల పర్శరాములు, గణేశ్, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న కళాకారులు

శివరాత్రికి రూ.2.03 కోట్లతో సౌకర్యాలు



భక్తుల సౌకర్యాల కోసం ఏర్పాట్లు చేస్తున్న సిబ్బంది



జాతర ఏర్పాట్ల పోస్టర్లు

వేములవాడ: రాజన్న సన్నిధిలో ఈనెల 25 నుంచి మూడు రోజులపాటు జరిగే మహాశివరాత్రి జాతర మహోత్సవాలకు రాష్ట్ర దేవాదాయశాఖ ఈసారి రూ.2.03కోట్లతో ప్రత్యేక సౌకర్యాలు, ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే 90 శాతం పనులు పూర్తిచేశారు. భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు కలెక్టర్ అధ్యక్షతన పలు దఫాలు సమావేశాలు నిర్వహించారు. నిత్యం అధికార యంత్రాంగం పనులను పర్యవేక్షిస్తున్నారు. రాష్ట్ర సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో శివార్చన కార్యక్రమాలు వైభవంగా జరగనున్నాయి.

శతాబ్ది ఉత్సవాల వైపు ఆర్‌ఎస్‌ఎస్

సిరిసిల్లటౌన్: ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ది వేడుకల్లో భాగంగా ఆదివారం జిల్లా కేంద్రంలో మహాసాంఘిక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌ఎస్‌ఎస్ తెలంగాణ ప్రచార ప్రముఖ్ కట్ట రాజుగోపాల్ మాట్లాడుతూ, 1925లో ఏర్పడిన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఈనాడు దేశమంతా విస్తరించి శతాబ్ది ఉత్సవాల వైపు ముందడుగు వేస్తోందన్నారు. సిరిసిల్ల పట్టణంలో, అనుబంధ గ్రామాల్లో రోజూ నిర్వహించే శాఖలన్నీ ఒకేచోట కలిసి ‘మహా సాంఘీక్’ పేరుతో కార్యక్రమం చేపట్టినట్లు వెల్లడించారు. చేనేత కళాకారుడు వెల్ది హరిప్రసాద్, ఆర్‌ఎస్‌ఎస్ విభాగ్ కార్యవాహ్ పాకా సత్యనారాయణ, జిల్లా సంఘ్ చాలక్ నిరంజనాచారి, కొలిపాక కృష్ణ, సిరిసిల్ల కార్యవాహ్ మడుపు శ్రీకాంత్‌రెడ్డి, సహ కార్యవాహ్ చిలుక వేణుకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపునకు కృషిచేయాలి



ముస్తాబాద్: పోతుగల్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు

బోయినపల్లి: కాంగ్రెస్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్‌రెడ్డి గెలుపునకు కార్యకర్తలు కృషిచేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వన్నెల రమణారెడ్డి, ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేశ్‌యాదవ్, జిల్లా కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి జంగం అంజయ్య పేర్కొన్నారు. మండలంలోని దేశాయిపల్లి, బోయినపల్లి, రామన్నపేట, రత్నంపేటలో ఆదివారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ నిమ్మ వినోద్‌రెడ్డి, శ్రీనివాస పిట్టల రమేశ్, ద్యావ మహిపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు సదానందం, దామెర సత్యం, రవీందర్ తదితరులు ఉన్నారు.

ముస్తాబాద్: ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్‌ఎస్ లోపాయికారీ ఒప్పందాన్ని చేసుకున్నాయని కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల కో కన్వీనర్ కనమేని చక్రాధర్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం చేశారు. తెర్లుమద్ది, చీకోడు, పోతుగల్, గూడెం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. మాజీ ఎంపీపీ లక్ష్మి కిషన్‌రావు, ఎన్‌ఆర్‌ఐ కాంగ్రెస్ సెల్ జిల్లా అధ్యక్షుడు తోట ధర్మేందర్, అనమేని రాజు, జంగ రాజు, ఎల్లాగౌడ్, అంజన్‌రావు, గిరి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ మండలంలోని నారాయణపూర్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం ప్రచారం చేశారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య మాట్లాడుతూ నరేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యంగా ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్‌కే గౌస్, నాయకులు చెన్నిబాబు, గుండాడి రామ్‌రెడ్డి, వంగ గిరిధర్‌రెడ్డి, ఎడ్ల రాజ్‌కుమార్, గంట అంజయ్య, శ్రీపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: సిరిసిల్ల ఏఎంసీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్ మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ తరఫున ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

విద్యుత్ తలెత్తకుండా చూడాలి

వీర్నపల్లి: మండలకేంద్రంలోని సబ్‌స్టేషన్ పరిధిలో మద్దిమల్ల, వీర్నపల్లిలో విద్యుత్ సమస్యతో పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సెస్ అధికారులు వీర్నపల్లి సబ్‌స్టేషన్‌లో తరచూ అంతరాయం లేకుండా చూడాలని రైతులు కోరుతున్నారు.